

మంత్రి నాదెండ్లకు కాకినాడ ఎంపీ పరామర్శ

కలెక్టరేట్ (కాకినాడ), ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): పితృవియోగంతో బాధపడుతున్న రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ పరామర్శించారు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఏపీ మంత్రి మనోహర్ నివాసానికి వెళ్లి ఆయన్ని కాకినాడ ఎంపీ పరామర్శించారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురంలో చేపల మార్కెట్ షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పెద్దాపురం పాశీలవీధిలో ప్రజల చిరకాల కోరికైన నూతన డ్రైనేజీ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ సుందీకరణతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంత మార్కెట్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ ఎండు చేపల వ్యాపారుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన షెడ్డును ప్రారంభించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు మరిడమ్మ తల్లిగుడి వద్ద, మున్సిపల్ సెంటర్‌లో బాటసారులకు ఆయన మజ్జిగ పంపిణీ చేశారు. వేసవిలో స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకొచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ సెంటర్‌లో అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులు, తల్లులు పౌష్టికాహారం తీసుకోవడంపై అవగాహన కల్పించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాగ్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, సీడీపీవో ఉష, మరిడమ్మ దేవస్థానం ఉపకమిషనర్ విజయలక్ష్మి, నాయకులున్నారు.

అంబేడ్కర్ అందరివాడు : ఎమ్మెల్యే దాట్ల

పెదబాపనపల్లిలో మాట్లాడుతున్న దాట్ల

తాళ్లరేవు, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): చదువుతోనే సమానత్వం సమాజంలో ఏర్పడుతుందని డాక్టర్ అంబేడ్కర్ విద్యతోనే భారతదేశానికి దశ దిశ నిర్దేశకుడు అయ్యాడని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అన్నారు. శనివారం తాళ్లరేవు మండలం లచ్చిపాలెం గ్రామపంచాయతీ పెదబాపనపల్లి గ్రామంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం అమలాపురం పార్లమెంట్ ఎస్సీసెల్ అధ్యక్షుడు జక్కల ప్రసాద్‌బాబు అధ్యక్షతన జరిగింది. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే, అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధూర్ పూలమాలలతో నివాళులర్పించారు. బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్ అందరివాడని.. అన్నివర్గాల ఆర్థికాభివృద్ధికి జీవితాన్ని, కుటుంబాన్ని త్యాగం చేశారన్నారు. ఎంపీ మాట్లాడుతూ అంబేడ్కర్ బాటలో ప్రతీ ఒక్కరు పయనించినాడే ఆయన ఆత్మశాంతిస్తుందన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు కొండేపూడి కృష్ణమూర్తి, దాసరి రాజు, మల్లేశ్వరరావు, నానిబాబు, కొండేపూడి నూకరాజు, దాసరి సుబ్బారావు, సబ్బతి నాగార్జున, న్యాయవాది ఎడ్ల కుటుంబరావు, కవి సవిలే రాజేష్, కళారత్న గిడ్ల వరప్రసాద్, కన్నీడి వెంకటరమణ, టీడీపీ మండలాధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, జైభీమ్ ఆర్కెస్ట్రా ఫణికుమార్, కుసుమ శ్రీనివాస్, వేగేశ్న భాస్కరరాజు, మోపూరి వెంకటేశ్వరరావు, వీరబాబు ఉన్నారు.

పాలిసెట్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు

POLYCET 20
Centre No. 270
PRAGATI JUNIOR COLL
Venkata Nagar, Kaki

కాకినాడలో ఓ పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు

జీజీహెచ్ (కాకినాడ), ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా శనివారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించారు. అత్యాధునిక సాంకేతికపరిజ్ఞానాన్ని ఉపయోగించి అనుమానితుల కదలికలపై నిఘా ఉంచారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో మగిసేలా పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా వ్యవహరించడం పట్ల అభ్యర్థులతో పాటు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

‘చట్టం ముందు ఎవరైనా సమానమే’

కాకినాడ సిటీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు బెదిరింపులు, ప్రలోభాలకు లొంగకుండా నలుగురు సాక్షులు ధైర్యంగా నిలబడటం అభినందనీయమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేడ్కర్) రాష్ట్ర అధ్యక్షుడు పిట్టా వరప్రసాద్ పేర్కొన్నారు. హత్య కేసులో ముద్దాయిగా ఉన్న అనంతబాబు సాక్షులను బెదిరించడం, డబ్బులతో ప్రలోభ పెట్టడం వంటి అభియోగాలపై రెండో కేసు నమోదు కావడం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. ఈ కేసులో విచారణ అనంతరం కాకినాడ మొబైల్ కోర్టు అనం తబాబుకు 14 రోజులు రిమాండ్ విధించగా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారన్నారు. న్యాయ ప్రక్రియను దారి మళ్లించేందుకు సాక్షులను బెదిరించడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. చట్టం ముందు ఎవరైనా సమానమేనని, న్యాయాన్ని అడుకునే ప్రయత్నాలు చేసే ఎంత శక్తివంతులైనా విఫలమవుతారని ఆయన స్పష్టం చేశారు.

సీసీరోడ్ల పనుల పరిశీలన

సామర్లకోట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట మండలం నవర నుంచి పవర గ్రామం వరకూ ఉపాధి హామీ నిధులు రూ. 1.25 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సీసీరోడ్లు, రెండు కల్వర్టు పనులను శనివారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాగ్ పరిశీలించారు. పంచాయతీ రాజ్ డీఈ పీడీ రామకృష్ణయ్య సీసీ రోడ్డు పనుల సాంకేతిక విలువలపై వివరిస్తూ నవర-పవర గ్రామాల మధ్య 1,500 మీటర్ల పొడవు గల రోడ్డును నిర్మిస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వి.సాయిదేవి, పి. సౌమ్య, టెక్నికల్ అసిస్టెంట్ మణికంఠ, టీడీపీ నాయకులు తోట నాగభూషణం, తోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చెస్ టోర్నమెంట్

కలెక్టరేట్ (కాకినాడ), ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కాకినాడ ఎస్ఆర్ఎంటీ మాల్‌లో రాయ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఓపెన్ చెస్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. చిన్నారులు, పెద్దలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. అండర్-7, అం డర్-11, అండర్-13, అండర్-15, ఓపెన్ కేటగిరీల్లో పోటీలు జరిగాయి. ముఖ్య అతిథిగా అకాడమీ వ్యవస్థాపకుడు రాజశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. పోటీల్లో ప్రథమ స్థానాన్ని గాయా సాయి సంతోష్, ద్వితీయస్థానాన్ని వాకాడ శ్రీరామ్, మూడో స్థానా న్ని సూరాడ యశస్వి సత్యగంగాధర్ కైవసం చేసుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఓపెన్ కేటగిరీలో రూ.20వేలు నగదు బహుమతి ఇచ్చారు.

‘మే డేను జయప్రదం చేయండి’

పెద్దాపురం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కమిటీ పిలుపునిచ్చింది. యాసలపు సూర్యారావు భవనంలో గడిగట్ల సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో నాయకులు చింతల సత్యనారాయణ మాట్లాడారు. పోరాడి సాధించుకున్న 8గంటల పనిదినాన్ని 12గంటలకు పెంచడాన్ని నిరసిస్తూ కార్మికులంతా మేడేలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో స్వామి, గంగాధర్, రామారావు, రమణ పాల్గొన్నారు.

పాదగయలో అలరించిన నృత్యప్రదర్శన

పిఠాపురం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాదగయ క్షేత్రంలో నెల్లూరు జిల్లా వేదాయపాలెంకు చెందిన ప్రముఖ నాట్యాచారిణి జ్యోష్నాపాల, ఆమె శిష్యబృందం ప్రదర్శించిన నృత్యప్రదర్శన భక్తులను అలరించింది. కీర్తనలకు అనుగుణంగా వారు అభినయించారు. అనంతరం నాట్యాచారిణి, ఆమె శిష్యులైన చిన్నారులను విశ్వహైందవ పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, మణికుమార్, ఆలయ ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్ తదితరులు సత్కరించారు.

తొలి తిరుపతికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని తొలి తిరుపతి శృంగారవల్లభ స్వామి క్షేత్రానికి శనివారం సుమారు 5వేల మందికి పైగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అర్చకులు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రూ.2,46,721 ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. దేవస్థానం ఛైర్‌పర్సన్ మొయిళ్ల సంధ్య కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నవరలో టీబీ వైద్య పరీక్షలు

సామర్లకోట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట మండలం నవర గ్రామంలో శనివారం కమ్యూనిటీ హెల్త్ అధికారి ఏ. శిరీష ఆధ్వర్యంలో క్షయరోగ నిర్ధారణ వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ వైద్యపరీక్షలను సామర్లకోట మండల క్లస్టర్ ఇంచార్జీ తోట నాగభూషణం ప్రారంభించారు. నూతనంగా ప్రభుత్వం అమలుచేస్తున్న ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ఎక్స్‌రే తీసి క్షయరోగ నిర్ధారణ (టీబీఎంఏ) పరీక్షలను పలువురికి నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన క్షయరోగ నిరోధక మందులను అందజేశారు. ఎస్టీఎస్ పీ.సుబ్బారావు, పీ.రామలింగేశ్వరరావు, టి. వీరమణి తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేశాం

జేసీ అపూర్వభరత్

జీ.మేడపాడులో యంత్రాన్ని పరిశీలిస్తున్న జేసీ

సామర్లకోట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట మండలం జీ.మేడపాడులోని పంట పొలాల్లో వరికోత, ధాన్యం ఆరబోత, పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోళ్లు వంటి అంశాలను శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వభరత్ పరిశీలించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం ద్వారా పూర్తి మద్దతు ధర పొందేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. దళారులు, మధ్యవర్తుల బారిన పడకుండా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గ్రామంలోని పీఏసీఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం సేకరణ, తేమశాతం విశ్లేషణ పనితీరు అంశాలను స్థానిక అధికారుల ద్వారా సమాచారం సేకరించారు. రైతులు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను సాధించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామర్లకోట బీఎఫ్ఎల్ ల్యాబ్‌లో తయారుచేస్తున్న జీవ కాలేయ అజోస్పిరిల్లమ్, ఫాస్ఫోబాక్టీరియల్ ఇంక్యులెంట్, పొటాషియం, రిలీజింగ్ టెక్నాలజీ వినియోగించి పంటలు సాగుచేసే విధానంపై జేసీ వివరించారు. రబీ-2026 సీజన్‌లో సామర్లకోట మండలంలో 24,400 ఎకరాల్లో వరి పంట సాగు చేశారని.. దాదాపు 88,845 మెట్రిక్‌టన్నుల మేర ధాన్యం దిగుబడులు అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. జీ.మేడపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రం పనితీరు పట్ల జేసీ అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత వేగంగా నిర్వహించాలని పీఏసీఎస్ అధ్యక్షుడు పాలకుర్తి రవికి సూచించారు. జిల్లాలో ప్రస్తుత తరుణంలో ధాళ్వా వరి పంట కోతలు ముమ్మరంగా ఉన్నందున వరికోత యంత్రాలకు డీజిల్ కొరత లేకుండా తహశీల్దార్ల నేతృత్వంలో బంకుల ద్వారా డీజిల్ సరఫరా చేసేందుకు అన్ని చర్యలూ తీసుకున్నామని జేసీ పేర్కొన్నారు. ఆంధ్రజ్యోతిలో శనివారం డీజిల్ నిల్ పేరిట ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. వరికోత యంత్రాలకు డీజిల్ లేక పనులు లేకుండా పోవడాన్ని జేసీ జీ.మేడపాడులో సందర్శించి తెలుసుకున్నారు. ఈ మేరకు మాట్లాడుతూ కూపన్ విధానం ద్వారా వరికోత యంత్రాలకు డీజిల్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. మారనున్న వాతావరణ పరిస్థితులకు రైతులు ఎంతమాత్రం ఆందోళన చెందకుండా నిర్ణీతసమయంలో పంట కోతలు పూర్తయ్యేలా డీజిల్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని జేసీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజరు ఎం.దేవులునాయక్, ఏడీఏ దుర్గా లక్ష్మి, ఎంఏవో మురళీధర్, సీఈవో ఎం.శ్వేత, సిబ్బంది ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా దాళ్వా ధాన్యం కొనుగోలులో భాగంగా శనివారం నాటికి 20,313 మెట్రిక్ టన్నుల మేర ధాన్యాన్ని 1,346 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ ఎం.దేవులునాయక్ వెల్లడించారు.

గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయంలో తుది కసరత్తు చేస్తున్న అధికారులు, సిబ్బంది

తుది దశకు చేరిన వార్డుల పునర్విభజన కసరత్తు

గొల్లప్రోలు, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు పట్టణ పరిధిలో వార్డుల పునర్విభజన ప్రక్రియ తుది దశకు చేరుకుంది. పట్టణ పరిధిలో గతంలో ఉన్న 20 వార్డులను 23 వార్డులకు పెంచారు. పెరిగిన వార్డుల సంఖ్యకు అనుగుణంగా పునర్విభజన ప్రక్రియను చేపట్టారు. వార్డుల వారీగా ఉన్న ప్రాంతాలు హద్దులు గుర్తింపు ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. ప్రస్తుతం వీటికి అనుగుణంగా ముసాయిదా జాబితా తయారీలో మున్సిపల్ కమిషనరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో టీపీవో నీలిమా దీప్తి, అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. ఇప్పటికే సిద్ధం చేసిన వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలిస్తున్నారు.

పెట్రోల్ బంకుల్లో తనిఖీలు

పిఠాపురం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): పిఠాపురంలోని వివిధ ప్రాంతాల్లో గల పెట్రోల్‌బంకుల్లో తహశీల్దారు పీవీ గోపాలకృష్ణ నేతృత్వంలో అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు పరిశీలించారు. ఎక్కడా ఇబ్బంది లేకుండా వచ్చిన వారికి వచ్చినట్లు డీజిల్ అందజేయాలన్నారు. గొల్లప్రోలు పెట్రోల్ బంకుల్లో తహశీల్దారు రామకుమార్ తనిఖీ చేశారు.

పిఠాపురంలోని హెచ్‌పీ బంకులో తనిఖీలు నిర్వహిస్తున్న తహశీల్దారు గోపాలకృష్ణ

పిఠాపురంలో మానవహారంగా ఏర్పడిన వైద్యులు, సిబ్బంది

మలేరియాను జయించి ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం

పిఠాపురం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మలేరియాను జయించి ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దామని పిలుపునిస్తూ పిఠాపురంలో వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు శనివారం పిఠాపురంలో భారీ ర్యాలీ నిర్వహించారు ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగాయామ్మరావుపేట యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో పురవీధుల్లో ప్రదర్శన అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద మానవహారం నిర్మించారు. నీరు నిల్వ ఉండకుండా చూడడం ద్వారా దోమల వ్యాప్తిని అరికడదామని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందామని నినాదాలు చేశారు. జ్వరలక్షణాలు కనిపిస్తే తక్షణం ప్రభుత్వాసుపత్రుల్లో చూపించుకుని రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్యాధికారి డాక్టర్ వినయ్, ఎంపీహెచ్ఏ రమేష్, ఎల్‌టీ అనూష, ఓఎస్ రాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,సీఎంసీ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

తాళ్లరేవు, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మలేరియా దినోత్సవం సందర్భంగా గాడిమొగ పీహెచ్‌సీ డాక్టర్ ఈశ్వర్ ఆధ్వర్యంలో వైద్యులు శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సీహెచ్ఎన్ నాగమణి, హెచ్ఎస్ రంజన్, హెచ్‌వీ నెహ్రూరాణి, ఏఎన్ఎమ్ రమణ, హెల్త్‌అసిస్టెంట్లు మోహన్, గోవిందు, బాలకృష్ణ, శ్రీను, అభినవ, ఎల్‌టీ షన్ముఖ ఉన్నారు.

కోడిపందాలు, జూదాలకు దూరంగా ఉండాలి : సీఐ

గొల్లప్రోలు రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కుటుంబాలను ఆర్థికంగా చిన్నాభిన్నం చేస్తున్న జూదం, కోడిపందాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్ సూచించారు. గొల్లప్రోలు మండలం తాటిపర్తిలోని ఎస్సీ కాలనీలో శనివారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం తయారీ, విక్రయాలను పూర్తిగా నిరోధించాలని, అటువంటివి జరిగితే తక్షణం సమాచారం అందించాలని కోరారు. కోడిపందాలు, జూదాలు ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా సమాచారం అందించడం ద్వారా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గొల్లప్రోలు పోలీసులు పాల్గొన్నారు.

గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

అథ్లెటిక్ చాంపియన్ రామకృష్ణకు సత్కారం

రామకృష్ణను సత్కరించిన ఎస్పీ

జీజీహెచ్ (కాకినాడ), ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఇటీవల థాయిలాండ్‌లో జరిగిన ప్రపంచ వెటరన్ మాస్టర్స్ అథెటిక్స్ పోటీల్లో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు పోటీలలో 3విభాగాల్లో బంగారు పతకాలు సాధించిన కాకినాడకు చెందిన పెదపాటి రామకృష్ణను శనివారం జిల్లా కలెక్టర్ హరీంధర్ ప్రసాద్, జిల్లా ఎస్పీ బిందుమాధవ్ శాలువాలతో సత్కరించారు. రామకృష్ణ 2017లో చైనాలో, 2019లో మలేషియాలోను జరిగిన పోటీలలో కూడా అనేక పతకాలు సాధించారు.

రమణమ్మకు సత్కారం

రమణమ్మను సత్కరించిన సూపరింటెండెంట్

రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయిల్లో పతకాలు సాధించి వరల్డ్ మాస్టర్ స్పోర్ట్స్‌కి ఎంపికై రెండు గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ సాధించిన కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఎఫ్ఎన్‌వో రమణమ్మను జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి శాలువాతో ఘనంగా సత్కరించారు. శనివారం సూపరింటెండెంట్ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పాలపర్తి మూర్తిబాబు ఆధ్వర్యం వహించారు. టీఎన్జీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సబ్బతి ఫణేశ్వరరావు, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ కోమలి, అసిస్టెంట్ డైరెక్టర్ రమణమ్మ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శేషేంద్ర శర్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ కల్పన మౌళి, గ్రేడ్-2 ఉద్యోగిని ఫ్లోరెన్స్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పాడ తీరంలో సేదతీరిన పర్యాటకులు

కొత్తపల్లి, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంలో శనివారం సాయంత్రం పర్యాటకులు చల్లని గాలులతో సేద తీరారు. కొత్తపల్లి మండలంలో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం నుంచి వాతావరణం గుబులుగా ఉండటంతో ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం 4గంటల నుంచి ఉప్పాడ, పిఠాపురం పరిసరప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఉప్పాడ బీచ్‌లో చల్లని గాలులతో గుబులు వాతావరణం నుంచి ఉపశమనం పొందారు.

ఉప్పాడ తీరంలో ఫొటోలు దిగుతున్న పర్యాటకులు

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

కాకినాడ సిటీ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి నిర్వహణలో డాక్టర్ చిట్ల కిరణ్, డాక్టర్ రజని దీప, కూటమి ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కాకినాడ గొల్లల రామాలయం ఎదురుగా గల వీధిలోని ఎస్ఆర్ఎంటీ ఆసుపత్రి (రెల్లిపేట పాల హాస్పటల్)లో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ శిబిరం జరుగుతుందన్నారు. రెల్లిపేట, సూర్యనారాయణపురం పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు జెరాక్స్ కాపీ, పాత రిపోర్టులు, ఫోన్ నంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన కోరారు.

7 నుంచి ఉచిత వేసవి శిక్షణ శిబిరం

పెద్దాపురం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): స్థానిక చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో మే 7 నుంచి జూన్ 9 వరకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్టు గౌరవాధ్యక్షుడు బుద్దా శ్రీనివాస్ తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రికను ప్రభాకర్‌వర్మ ఆవిష్కరించారు. శిబిరంలో కరాటే, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు వివిధ అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు మే 5లోపు 9441709187, 9000695301లో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు రొంగల అరుణ్, కూనిరెడ్డి అరుణ, రాజేష్‌కుమార్ దేవత ఉన్నారు.

కర్రసాముపై శిక్షణ

సామర్లకోట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట మండలం వేట్లపాలెం రామకృష్ణా సేవా సమితి ఆధ్వర్యంలో ఏటా విద్యార్థులకు నిర్వహిస్తున్న సంస్కార్ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం కర్రసాముపై శిక్షణ నిచ్చారు. శిక్షణా నిర్వాహకుడు మోరంపూడి వెంకటేశ్వరరావు ఉన్నారు.

29న శాంతి ర్యాలీ

కార్పొరేషన్ (కాకినాడ), ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో ఈనెల 29న క్రైస్తవుల హక్కుల సాధన కోసం శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్టు సిటీ పాస్టర్స్ రీజినల్ ఛైర్మన్ జాషువా గిరి తెలిపారు. శనివారం రెవెన్యూ కాలనీలోని క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమావేశంలో జాషువా గిరి మాట్లాడుతూ 29న ఉదయం 10గంటలకు భానుగుడి సెంటర్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. నగరంలోని అన్ని చర్చిల పాస్టర్లు, సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.

Anand CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos
DEVI CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos
KAKINADA
BOOK YOUR TICKETS on district (Paytm) APP

LEE CRONIN'S THE MUMMY (T) 11-15AM,2-15PM, 6-15PM,9-45PM
PALLICHATTAMBI (T) 11-20AM, 6-15PM
PAPAM PRATHAP (T) 11-40AM, 2-40PM 6-40PM, 9-20PM
BADBOY KARTHIK (T) 11-30AM, 2-30PM 6-30PM, 9-30PM

BADBOY KARTHIK (T) 11-30AM, 2-30PM 6-30PM, 9-30PM
MR. X (T) 11-15AM, 2-15PM 6-15PM, 9-20PM
THIMMARAJUPALLI TV (T) 11-40AM, 2-45PM 6-40PM, 9-45PM
DHURANDHAR THE REVANEGE (T) 2-10PM, 6-20PM

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80994 44378
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 96669 09050.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద తెలిపిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువన తెలిపిన తనఖా ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయబడినది మరియు నియమ నిబంధనలు దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు : 1) శ్రీ కొక్కిరిమెట్ల లక్ష్మణరావు, తండ్రి : శ్రీ కొక్కిరిమెట్ల వెంకటరావు, డి. నెం.8-10-14, ఫ్లాట్ నెం.GF-1, సాయి భవన అపార్ట్‌మెంట్స్, కమలాదేవి వీధి, గాంధీనగర్, కాకినాడ-533004. మరొక చిరునామా: డి నెం.68-2-1, అశోక్ నగర్, కాకినాడ-533004. 2) శ్రీ కొక్కిరిమెట్ల శ్రీను బాబు, తండ్రి : శ్రీ కొక్కిరిమెట్ల వెంకటరావు, డి. నెం.8-10-14, ఫ్లాట్ నెం.GF-1, సాయి భవన అపార్ట్‌మెంట్స్, కమలాదేవి వీధి, గాంధీనగర్, కాకినాడ-533004. మరొక చిరునామా: డి నెం.68-2-1, అశోక్ నగర్, కాకినాడ-533004. 3) శ్రీమతి కొక్కిరిమెట్ల నాగలక్ష్మి, భర్త : శ్రీ కొక్కిరిమెట్ల లక్ష్మణరావు, డి. నెం.8-10-14, ఫ్లాట్ నెం.GF-1, సాయి భవన అపార్ట్‌మెంట్స్, కమలాదేవి వీధి, గాంధీనగర్, కాకినాడ-533004. మరొక చిరునామా: డి నెం.68-2-1, అశోక్ నగర్, కాకినాడ-533004.
డిమాండ్ నోటీసు తేది: 12.12.2023, డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: రూ.48,72,055/-
ప్రస్తుత బకాయి మొత్తం : తేది.20.04.2026 నాటికి రూ.63,90,627.09/- + తేది. 21.04.2026 నుండి భవిష్య వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

స్థిరాస్తి వివరములు

శ్రీ కొక్కిరిమెట్ల లక్ష్మణ రావు, తండ్రి : శ్రీ కొక్కిరిమెట్ల వెంకట రావు, శ్రీ కొక్కిరిమెట్ల శ్రీను బాబు, తండ్రి : శ్రీ కొక్కిరిమెట్ల వెంకటరావు & శ్రీమతి కొక్కిరిమెట్ల నాగలక్ష్మి, భర్త : శ్రీ కొక్కిరిమెట్ల లక్ష్మణరావు గారు తనఖా ఉంచిన స్థిరాస్తి రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 2361/2018, తేది.03.07.2018 సర్పవరం ఎస్.ఆర్.ఒ కాకినాడ నందు రిజిష్టర్డ్ చేయబడినది : తూర్పు గోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), కాకినాడ అర్బన్ మండలం, సర్పవరం సబ్-రిజిస్ట్రీ, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, బ్లాక్ నెం.69, వార్డు నెం.29, రమణయ్యపేట, పాత సర్వే నెం.197/1, కొత్త సర్వే నెం.197/4P, సమీప డోర్ నెం.69-6-19 నందు విస్తీర్ణం 440 చ॥గ॥లు లేదా 367.89 చ॥మీ॥ల స్థలం మరియు నిర్మాణాలతో కలదు. ఈ ఆస్తి తేది. 03.07.2018 నాటి రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.2361/2018 ప్రకారం శ్రీ కొక్కిరిమెట్ల లక్ష్మణరావు, తండ్రి: వెంకటరావు గారి పేరున గలదు. హద్దులు: తూర్పు: ధూళిపూడి రాజేష్, ధూళిపూడి రేణుక, కుడుపూడి నాగమణి, కట్నం సత్యనారాయణ, పెంకే గౌరీ మనోహర్ గార్లకు చెందిన స్థలం మరియు రోడ్డు విస్తరణ కొరకు మున్సిపాలిటీకి బహుమతిగా ఇచ్చిన స్థలం, దక్షిణం: కోన లోవరాజు గారికి చెందిన స్థలం, పడమర: గుతుల రమణ గారికి చెందిన స్థలం, ఉత్తరం: గొగినేని స్వరూప రాణి మరియు ఇతరులకు చెందిన స్థలం. కొలతలు: తూర్పు: 132'-00" లేదా 40.23 చ॥మీ॥లు, దక్షిణం: 30'-00" లేదా 9.14 చ॥మీ॥లు, పడమర: 132'-00" లేదా 40.23 చ॥మీ॥లు, ఉత్తరం: 30'-00" లేదా 9.14 చ॥మీ॥లు. తెలిసిన జంఝాటములు: - లేవు-

రిజర్వు ధర : రూ.52,62,000/- ధరావత్తు : రూ.5,26,200/- బిడ్ పెంపుదల : రూ.25,000/-
ఇ-వేలం తేది : 13-05-2026 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 27-04-2026 నుండి తేది 12-05-2026 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్ట పరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక-1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలో PSB Aliance యొక్క వెబ్సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.
గమనిక-2: ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది: 20.04.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా